***ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం***

***పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష***

పత్రికా ప్రకటన (05.02.2026)

*2026-27 విద్యా సంవత్సరంలో అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో (IB/CBSE/ICSE/State Syllabus అనుసరిస్తున్న ) విద్యాహక్కు చట్టం 2009- సెక్షన్ 12 (1) సి అమలు*
(5 సంవత్సరాలు నిండిన పిల్లలకు 1వ తరగతిలో ప్రవేశం కొరకు)

విద్యా హక్కు చట్టం-2009, సెక్షన్ 12(1) C ప్రకారం 2026-2027 విద్యా సంవత్సరమునకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న మరియు బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలోని వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో 1 వ తరగతిలో 25% సీట్లు కేటాయించుట జరిగినది.

సదరు విద్యా హక్కు చట్టం-2009, సెక్షన్ 12(1)C అమలులో భాగంగా 2026-27 విద్యా సంవత్సరంలో IB/CBSE/ICSE/State Syllabus అనుసరిస్తున్న పాఠశాలలలో, 1వ తరగతిలో ప్రవేశం కొరకు 20.02.2026 నుండి 10.03.2026 వరకు సదరు వర్గాలకు చెందిన పిల్లల నుండి దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు.

విద్యార్థులు ఆధార్ ద్వారా, ప్రాథమిక వివరాలతో http://cse.ap.gov.in వెబ్ సైట్ నందు కేటాయింపు జరుగును. ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను సంబంధిత పాఠశాలలో చూడవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత గ్రామ సచివాలయం/ మండల విద్యా వనరుల కేంద్రము/ సంబంధిత పాఠశాల నుండి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర విషయాల కొరకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని సంప్రదించవచ్చు. Toll Free: 18004258599; సంబంధిత జిల్లా సమాచారం, నివృత్తి కొరకు సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ (APC)లను సంప్రదించవలెను.

*దరఖాస్తు సమర్పించుటకు కావలసిన డాక్యుమెంట్స్*

1. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ కొరకు: తల్లిదండ్రుల ఆధార్ కార్డ్/ ఓటరు కార్డు/ రేషన్ కార్డు/భూమి హక్కుల పత్రిక/ MGNERGS జాబ్ కార్డ్/ పాస్ పోర్ట్ / డ్రైవింగ్ లైసెన్స్/ విద్యుత్ బిల్లు/ రెంటల్ అగ్రిమెంట్ కాపీ.
2. పిల్లల వయస్సు ధ్రువీకరణ పత్రం.
3. అర్హత వయస్సు :

ఎ) IB/CBSE/ICSE పాఠశాలలో ప్రవేశం కొరకు 02.04.2020 నుండి 31.03.2021 మధ్య జన్మించి 5 సంవత్సరముల వయస్సు నిండి ఉండవలెను.

బి) స్టేట్ సిలబస్ పాఠశాలలలో ప్రవేశము కొరకు 02.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించి 5 సంవత్సరముల వయస్సు నిండి ఉండవలెను.

షెడ్యూల్ ఇలా..

| Activities | Schedule |
|---|---|
| అడ్మిషన్ల కొరకు ఈవెంట్ల క్యాలెండర్‌తో కూడిన నోటిఫికేషన్ విడుదల | 06.02.2026 |
| పోర్టల్‌లో IB/ICSE/CBSE/స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్న అన్ని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల నమోదు (ప్రస్తుత స్థితిని నవీకరించడం). | 07.02.2026 నుండి 16.02.2026 |
| పోర్టల్‌లో విద్యార్థుల నమోదు ప్రక్రియ ప్రారంభం | 20.02.2026 నుండి 10.03.2026 |
| GSWWS డేటా ఆధారంగా అడ్మిషన్ల కొరకు విద్యార్థుల అర్హత నిర్ధారణ | 17.03.2026 |
| మొదటి విడత లాటరీ ఫలితాల ప్రకటన | 25.03.2026 |
| పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధృవీకరణ | 26.03.2026 నుండి 07.04.2026 |
| రెండవ విడత లాటరీ ఫలితాల ప్రకటన | 12.04.2026 |
| పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధృవీకరణ | 13.04.2026 నుండి 23.04.2026 |

*బి.శ్రీనివాసరావు,* IAS.,
రాష్ట్ర పథక సంచాలకులు,
సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

// Attested //

Addl. State Project Director-
O/o. The State Project Director
Samagra Shiksha
Andhra Pradesh, Vijayawada.